# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి



45-యేసు సమాధి చేయబడినాడు

(JESUS IS BURIED)

సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి **Bible Stories for Children to Read and Color**

## 45-యేసు సమాధి చేయబడినాడు

(JESUS IS BURIED)



# 45 - యేసు సమాధి చేయబడినాడు

(JESUS IS BURIED)

లూకా 22:47-54

యేసు చనిపోయినప్పుడు దాదాపుగా సూర్యుడు అస్తమించాడు. మరుసటి రోజు విశ్రాంతి దినము (అందరు చర్చికి వెళ్ళే రోజు). విశ్రాంతి దినమున ఎవరుకూడా సిలువలో వ్రేలాడి యుండకూడదు. అందువలన సిలువమీదినుండి యేసు దేహమును క్రిందికి దించుటకు యేసు స్నేహితులు కొంతమంది అక్కడకు వెళ్ళిరి. ఒక అందమైన వనములో ఉన్న ఒక క్రొత్త సమాధిలో యేసు దేహమును జాగ్రత్తగా ఉంచిరి. సమాధి అనగా రాతిలోనికి తొలచబడిన ఒక చిన్న గదిలాంటిది. యేసు దేహమును సుగంధ తైలముతో అభిషేకించి శుభ్రమైన తెల్లని సన్నపు నారబట్టలతో చుట్టినారు. ఆ సమాధి ద్వారమును మూయుటకు ఒక పెద్ద రాతిని దొర్లించి తమ ఇండ్లకు వెళ్ళిపోయినారు. యేసు స్నేహితులందరు ఎంతో విచారముతో దుఃఖించినారు. ఇంకా ఎంతో బాధకరమైన విషయమేమంటే సమాధినుండి మూడవ దినమున యేసు తిరిగి లేస్తానని యేసు చెప్పిన వాగ్దానమును వారందరు మరచిపోవుటయే. యేసు చనిపోయినాడు, కాని ఆయనను తిరిగి జీవములోనికి దేవుడు రప్పించినాడు.

ప్రార్థన

ప్రియమైన యేసూ! నీవు మా కొరకు శ్రమపడి, మరణించి, సమాధి చేయబడినందులకు నీకు వందనములు. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

2 కొరింథీ 8:9 “మీరు మన ప్రభువైన యేసు క్రీస్తు కృపను ఎరుగుదురుగదా! ఆయన ధనవంతుడైయుండియూ మీరు తన దారిద్ర్యమువలన ధనవంతులు కావలెనని, మీనిమిత్తము దరిద్రుడాయెను.”

# కప్ప



చలికాలములో కప్పలు తమను తాము భూమిలో పాతిపెట్టుకొని ఎలుగుబంట్లవలె దీర్ఘనిద్రావస్థలో ఉండును. వెచ్చని వాతావరణము వచ్చునంతవరకు అవి అట్లేఉండి ఆతరువాత మేలుకొని అనేక క్రిమికీటకాదులను తిని మనకు మేలు చేయును.

అట్లే యేసుకూడా శిలువపై మరణించి పాతిపెట్టబడెను. కాని ఆతరువాత సజీవుడుగా తిరిగి లేచి మనకు మంచి స్నేహితుడుగా కొనసాగుచున్నాడు.

# యోహాను 3:14-17

14-15 “ఆయన్ని నమ్మిన ప్రతి ఒక్కడూ నశించ
కుండా అనంత జీవితం పొందాలంటే, మోషే ఎడారిలో
పామును ఎత్తినట్లు మనుష్యకుమారుడు కూడా ఎత్త
బడాలి” అని అన్నాడు.
16దేవుడు ఈ ప్రపంచప్రజల్ని ఎంతగానో ప్రేమిం
చాడు. తన ఒక్కగానొక్క కుమారుణ్ణి ఈ ప్రపంచం
లోకి పంపాడు. ఆయన్ని నమ్మిన వాళ్ళెవ్వరూ నాశనం
కాకూడదని, వాళ్ళు అనంత జీవితం పొందాలనీ ఆయన
ఉద్దేశం. 17దేవుడు తన కుమారుని ద్వారా ఈ ప్రపం
చానికి రక్షణనివ్వటానికే గాని తీర్పు చెప్పటానికి పంప
లేదు.

Translated by CLCI Bible College - Nidubrolu